


# విభారె
## తెలుగు దినపత్రిక
## VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి శనివారం 13-01-2024 సంపుటి: 06 సంచిక: 125 పేజీలు: 8 వెల: రూ 3-00

# విద్యాశాఖపై సీఎం జగన్ సమీక్ష



గుంటూరు (( విభారె) విద్యాశాఖపై తాడేపల్లిలోని తనక్యాంపు కార్యాలయంలోముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి శుక్రవారం సమీక్ష చేపట్టారు. ఈ సమావేశంలో విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, సీఎస్ డాక్టర్ కేఎస్ జవహర్‌రెడ్డి, విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్.సురేష్ కుమార్, పాఠశాల విద్యాశాఖ(మౌలిక వసతులు కల్పన) కమిషనర్ కాటమనేని భాస్కర్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. విద్యాశాఖలో అమలు చేస్తున్న పలు కార్యక్రమాల ప్రగతిని సీఎంకు అధికారులు వివరించారు. ఐబీ విద్యా బోధనపై సీఎం సమీక్షించారు. వచ్చే విద్యా సంవత్సరంలో ఐబీ బోధనపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. విద్యాశాఖలో టీచర్ల సహా సిబ్బంది, అధికారులకు ఐబీ ప్రతినిధులు శిక్షణ ఇవ్వనున్నారు. టీచర్లు, ఎంఈఓలు, డీఈఓలు సహా సిబ్బంది శిక్షణ పొందనున్నారు. 2025-26 విద్యా సంవత్సరం నుంచి ఐబీ విద్యా బోధన ఒకటో తరగతితో ప్రారంభం కానుంది. ఐబీ.. జాయింట్ సర్టిఫికేషన్ ఇవ్వనుంది. ప్రభుత్వ పాఠశాలల్లో ఫ్యూచర్ స్కిల్స్‌లో ముందడగుపై సీఎం సమీక్ష జరిపారు. ప్రతి మూడు పాఠశాలలకు ఫ్యూచర్ స్కిల్స్‌పై ఒక నిపుణుడు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్న అధికారులు.. ఇప్పటికే 2066 మంది ఫ్యూచర్ స్కిల్స్ ఎక్స్‌పర్ట్‌లను వివిధ ఇంజనీరింగ్ కాలేజీల్లో గుర్తించామని వెల్లడించారు. వారికి గౌరవవేతనం చెల్లిస్తున్నామని అధికారులు తెలిపారు. ఫ్యూచర్ స్కిల్స్ అంశాన్ని పాఠ్య ప్రణాళికలో పొందుపరిచే కార్యక్రమాన్నీ త్వరగా పూర్తిచేయాలన్న సీఎం.. దీనిలో భాగంగా ఫైనాన్షియల్ లిటరసీలో కూడా విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. దీనివల్ల ఆర్థిక వ్యవహారాలపై అవగాహన ఏర్పడుతుందని సీఎం అన్నారు. 8వ తరగతి నుంచి ఒక సబ్జెక్టుగా ఫ్యూచర్ స్కిల్స్ బోధించేందుకు చర్యలు తీసుకున్నామన్న అధికారులు. ఇప్పటికే ఒక సెమిస్టర్‌కు సంబంధించి సిలబస్ రూపొందించామని అధికారులు వెల్లడించారు.

# నాసిక్‌లో మోదీ ఆధ్యాత్మిక పర్యటన..

## భక్తులతో కలిసి రామ భజన

ముంబై:( విభారె) అయోధ్యలో ప్రాణ ప్రతిష్ఠ వేళ మహారాష్ట్రలోని నాసిక్‌లో శుక్రవారం ఆధ్యాత్మిక పర్యటన చేపట్టారు. నాసిక్‌లో మెగా రోడ్డు షో నిర్వహించారు. అనంతరం రాంఘాట్‌కు చేరుకుని గోదావరి నదీమాతకు పూజలు చేశారు. ఇక చారిత్రక కాలారామ్ కాలారామ్ మందిర్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో పూజారులు, భక్తులతో కలిసి రామ భజన చేశారు. ఆ ప్రాంతంలో పర్యటించి ప్రధాని భావోద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. ఇవాళ నాసిక్ రావడం సంతోషంగా ఉందని తెలిపారు. పంచవటి ప్రాంతంలో సీతారాములు గడిపారన్న నమ్మకం ఉందని చెప్పారు. రాముడు చాలాకాలంపాటు పంచవటిలో ఉన్నారని అన్నారు. అనంతరం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా తపోవన్ గ్రౌండ్‌లో నేషనల్ యూత్ ఫెస్టివల్‌ను మోదీ ప్రారంభించారు. అయోధ్య ప్రాణప్రతిష్ఠ సందర్భంగా అన్ని ఆలయాల్లో పరిశుభ్రత క్యాంపెయిన్‌ను మొదలు పెట్టాలని తెలిపారు. దేశంలో యువశక్తి అత్యంత ముఖ్యమైనదని.. దేశ లక్ష్యాలను చేరుకోవడంలో యువత బలమైన



మనస్తత్వం మీదే ఆధారపడి ఉంటుందని చెప్పారు. ప్రపంచంలోనే భారత్ అతిపెద్ద ఐదో ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. భారత్ వృద్ధి చెందుతోందన్నారు. ప్రధాని వెంట మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే, డిప్యూటీ సీఎంలు దేవేంద్ర ఫడ్నవీస్, అజిత్ పవార్, ఇతర బీజేపీ నేతలు ఉన్నారు.

# అటల్ సేతు బ్రిడ్జ్‌ను ప్రారంభించిన మోదీ



ముంబై: ముంబైలో సముద్రంపై నిర్మించిన దేశంలోని అతిపెద్ద బ్రిడ్జ్‌ను ఇవాళ ప్రధాని మోదీ ప్రారంభించారు. ఈ బ్రిడ్జ్‌ను అటల్ సేతుగా పిలువనున్నారు. ముంబై ట్రాన్స్ హార్బర్ లింక్ అని కూడా దీన్ని పిలుస్తున్నారు. ఈ బ్రిడ్జ్ సుమారు 21.8 కిలోమీటర్ల పొడుగు ఉంది. బ్రిడ్జ్ పూర్తి పేరు అటల్ బిహారీ వాజ్‌పేయి సేవారి-నహవా సేవా అటల్ సేతు. సుమారు 17,840 కోట్ల ఖర్చుతో దీన్ని నిర్మించారు. దక్షిణ ముంబై నుంచి నవీ ముంబైని ఈ బ్రిడ్జ్ కనెక్ట్ చేస్తుంది. దాదాపు రెండున్నర గంటల జర్నీని కేవలం 20 నిమిషాలకు కుదిస్తోంది. భారత్‌లోనే అతిపొడువైన బ్రిడ్జ్‌గా దీన్ని గుర్తిస్తున్నారు. ఇక దేశంలో సముద్రంపై నిర్మించిన అతిపెద్ద బ్రిడ్జ్ కూడా ఇదే కానున్నది. డిసెంబర్ 2016లో ప్రధాని మోదీనే ఈ బ్రిడ్జ్ నిర్మాణానికి శంకుశస్థాపన చేశారు. ముంబై పోర్టు నుంచి జవహర్‌లాల్ నెహ్రూ పోర్టు మధ్య దూరాన్ని కూడా తగ్గిస్తుంది. అంతకముందు ప్రధాని మోదీ .. నాసిక్‌లో పర్యటించారు. అక్కడ ఆయన రోడ్ షో నిర్వహించారు. ఆ తర్వాత కల్‌రామ్ ఆలయంలో పూజలు చేశారు. నాసిక్‌లో ఉన్న రాంకుండ్‌లో కూడా ఆయన పూజలు నిర్వహించారు. రాముడిపై సంత్ ఏక్‌నాథ్ జీ రాసిన భజనలను పాడారు. ఆ ఆలయంలో కాసేపు ఆయన స్వచ్ఛత కార్యక్రమాన్ని కూడా చేపట్టారు. మాప్ పట్టి ఆలయాన్ని శుభ్రం చేశారు.

# ఎయిడ్స్ రహిత సమాజం కోసం కృషి చేద్దాం

## హెచ్ ఐ వి బాధితులతో అల్పాహార విందులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా.జి.సృజన



కర్నూలు, జనవరి, 12( విభారె) : ఎయిడ్స్ రహిత సమాజం కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టరేట్ క్యాంప్ కార్యాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హెచ్ ఐ వి బాధితులతో జిల్లా కలెక్టర్ డా.జి.సృజన అల్పహార విందు లో పాల్గొన్నారు.. వారితో కలిసి కలెక్టర్ సహ పంక్తిలో అల్పాహారం తీసుకోవడం విశేషం... ఈ కార్యక్రమంలో పాల్గొని ఎయిడ్స్ బాధితుల పట్ల వివక్ష వద్దు అనే సందేశాన్ని సమాజానికి అందించారు.. ఈ కార్యక్రమంలో నగర మేయర్ బి.వై.రామయ్య కూడా పాల్గొన్నారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన ఎంతో అవసరమని ఈ వ్యాధిని అరికట్టడానికి మందులు వున్నాయన్నారు. ఈ వ్యాధి నివారణకు ముందుగా వ్యాధిగ్రస్తులకు భరోసా కల్పిస్తే పూర్తిగా నివారించవచ్చన్నారు. ఎయిడ్స్ నివారణ లేని వ్యాధిగా చూడకూడదన్నారు. బిపి, షుగర్, క్యాన్సర్ తరహాలో హెచ్‌ఐవి అనేది ఒక వ్యాధి అని దీనికి చికిత్స ఉందన్నారు. ఇలాంటి వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వంతో పాటు వివిధ సంస్థలు, ఎన్జీఓలు సంపూర్ణ సహాకారం అందిస్తున్నాయన్నారు. ఈ వ్యాధి కలిగిన పిల్లలు చక్కగా చదవాలని మంచి భవిష్యత్ గురించి ఆలోచించాలన్నారు. ఈ వ్యాధి ఒకరి నుండి మరోకరికి సంక్రమించే అవకాశం వున్నందున తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. జిల్లాలో ఎఆర్టి కేంద్రాల పనితీరు బాగుందని వీటి సేవలు మరింత వినియోగించుకొని జిల్లాలో హెచ్‌ఐవిను నిర్మూలించేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు కూడా మనతో సమానమని తెలిపేందుకు గాను వారితో కలిసి అల్పాహారం చేయడమే ఇందుకు నిదర్శనం అన్నారు. ఈ అల్పాహార ఏర్పాటుకు ముందుకు వచ్చిన ఎన్జీఓ నాగరాజును జిల్లా కలెక్టర్ అభినందించారు. నగర మేయర్ బివై.రామయ్య మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు దైనందిన జీవితంలో చక్కటి క్రమశిక్షణతో మందులు తీసుకుంటే ఏలాంటి సమస్యలు ఉండవన్నారు. ఈ వ్యాధి వున్న వారికి చక్కటి వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. వ్యాధి సోకినంత మాత్రాన భయపడకూడదని ఈలాంటి వారిపట్ల ప్రభుత్వం సంపూర్ణ సహకారం వుంటుందన్నారు. వ్యాధిగ్రస్తులతో కలిసి అల్పాహారం చేయడం చాలా సంతోషమని ఇందుకు కృషి చేసిన సాయి ఆదరణ సేవా ట్రస్టు సభ్యులు జి.నాగరాజు యాదవ్ ను దుశాలువ మరియు జ్ఞాపికతో సత్కరించారు. ఇదే విధంగా అందరూ ముందుకు వచ్చి వారికి చేయూతను ఇవ్వాలన్నారు. అనంతరం ఎయిడ్స్ నిర్మూలన పోస్టర్లను ఆవిష్కరించి బాధితులకు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిఆర్ఓ మధుసూదన్ రావు, జిల్లా లెప్రసి,ఎయిడ్స్, క్షయ నియంత్రణ అధికారి ఎల్.భాస్కర్, ఐసిడిఎస్ పిడి వెంకటలక్ష్మి, మైనారిటీ సంక్షేమ అధికారి సభిహా పర్వీన్, డా.ఉమాదేవి, డాక్టర్ మల్లికార్జున రెడ్డి, జిల్లా ప్రోగ్రామ్ మేనెజర్ అలీ హైదర్, నేస్తం పాజిటివ్ నెట్వర్క్ జిల్లా అధ్యక్షురాలు సుధారాణి, ఏపీశాక్స్ పార్టనర్స్, స్వచ్ఛంద సంస్థల సిబ్బంది, దాత విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ నగర్‌లో కోటి రూపాయల అభివృద్ధి పనులు

## ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి





---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 12-నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని అతిపెద్ద కాలనీ అయిన వైయస్ నగర్ 38వ వార్డు యందు శుక్రవారం కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లు, డ్రైన్ నిర్మాణపు పనులను ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నిసా, కౌన్సిలర్ సావిత్రమ్మ ప్రారంభించారు. వార్డులో పనులను వేగవంతంగా పూర్తి చేస్తూ నేటికి 5 కోట్ల రూపాయల వ్యయంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామన్నారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని వైయస్సార్ నగర్ దాదాపు 100 ఎకరాల విస్తీర్ణంలో వ్యాపించి ఉన్నదని, ఈ ప్రాంతంలో అత్యధికంగా నివసిస్తున్న పేద ప్రజల మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ప్రత్యేకంగా నిధులను మంజూరు చేయించి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామన్నారు. నేడు 97 లక్షల వ్యయంతో సిసి రోడ్లు, డ్రైన్ ల నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో ఈ కాలనీలో ఇంకా పలు ప్రాంతాలలో సిసి రోడ్లు డ్రైన్ లు, కల్వర్టు ల నిర్మాణం అవసరమైందని వాటిని కూడా పూర్తి చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. 40 లక్షలతో ఇప్పటికే టెండర్లను పూర్తి చేయడం జరిగిందని, ఆయా పనులను త్వరలో ప్రారంభిస్తా మన్నారు. ప్రధానంగా బుడగ జంగాల కాలనీలోని పిల్లలు బడికి వెళ్ళేందుకు ఇబ్బంది పడుతున్నారని, తన దృష్టికి రావడం జరిగిందని, ఈ సమస్యను పరిష్కరించేందుకు మండల విద్యాశాఖ అధికారిని విషయం తెలియజేసి స్థానికంగా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు 20 సెంట్ల స్థలం కేటాయించి పాఠశాలను నిర్మించేందుకు చర్యలు చేపట్టాలని సూచించామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, వార్డుఇంచార్జ్ టీవీ రమణ, మరియు సీనియర్ నాయకులు నరసింహారావు, వార్డు కార్యకర్తలు అన్వర్ భాష, అంకాలయ్య, సోమశేఖర్, శివకృష్ణ, వెంకటస్వామి శెట్టి, తిరుపతయ్య, శేషయ్య, జాకీర్, రామకృష్ణారెడ్డి, ఖాదర్ బి, నాని, సాయిరాం, శంకరయ్య, టైలర్ నాగేంద్ర, హోటల్ సలాం, మోతి మౌలాలి, దర్గయ్య, శిరసాల సుంకయ్య, బైలిపాటి రమణ, మోతె బయన్న, సిరిసాల వెంకటేష్, మద్దిలేటి వార్డు వాలంటరీలు సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభ...రగడ...

విజయవాడ, జనవరి 12( విభారె) , ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో జమిలీ ఎన్నికలు జరగనున్నాయి. అదే సమయంలో రాజ్యసభ ఎన్నికలు కూడా ఉన్నాయి. ఏప్రిల్ 2 నాటికి మూడు రాజ్యసభ స్థానాలు ఖాళీ కానున్నాయి. ఈ మూడు స్థానాల ఎన్నికలు మార్చ్‌లోనే జరగనున్నాయి. ప్రస్తుతం ఉన్న బలం ప్రకారం చూస్తే వైసీపీకే మూడు రాజ్యసభ స్థనాలు దక్కుతాయి. ఈ మూడు స్థానాలకు సీఎం జగన్ అభ్యర్థుల్ని కూడా ఖరారు చేశారు. కానీ ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో సంఖ్యాబలం ఉండి కూడా ఓ ఎమ్మెల్సీ స్థానాన్ని కోల్పోయిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకు ఇప్పుడు రాజ్యసభ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా మారాయి. టిక్కెట్ల కసరత్తులో భాగంగా భారీగా మార్పులు చేర్పులతో అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఇద్దరు ఇప్పటికే రాజీనామా చేశారు. మరికొందరు అదే బాటలో ఉన్నారు. ఈ క్రమంలో ఖాళీ అవుతున్న మూడు రాజ్యసభ స్థానాల్ని వైసీపీ గెల్చుకోగలదా అనేది సందేహంగానే మిగిలింది. ఏపీలో ఇప్పుడు సీఎం రమేశ్, కనకమేడల రవీంద్ర కుమార్, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి స్థానాలు ఖాళీ కానున్నాయి. ఈ మూడు స్థానాలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే ముగ్గురిని ఖరారు చేసింది. పాయకరావుపేట ఎమ్మెల్యేగా ఉన్న ఎస్సీ సామాజికవర్గానికి చెందిన గొల్ల బాబూరావు, బలిజ సామాజికవర్గానికి చెందిన చిత్తూరు ఎమ్మెల్యే జంగాలపల్లి శ్రీనివాసులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర ఇన్‌ఛార్జిగా ఉన్న వైవీ సుబ్బారెడ్డి పేర్లను దాదాపుగా ఖరారు చేశారు. మూడు స్థానాల్ని దక్కించుకోవడం వైసీపీకు చాలా అవసరం. సాధారణ పరిస్థితుల్లో అయితే వైసీపీకు ఉన్న సంఖ్యాబలంతో మూడు రాజ్యసభ స్థానాల్ని గెల్చుకోవడం కష్టమేం కాదు. ఇటీవల టీడీపీ గోడ దూకిన నలుగురు జంప్ జిలానీలపై అనర్హత వేటు వేయాలని స్పీకర్ ను వైసీపీ అధిష్టానం కోరిన కొన్ని గంటల్లోనూ వైసీపీ శిబిరంలో రెస్టు తీసుకొంటున్న నలుగురు తమ పార్టీ ఎమ్మెల్యేలపైన అనర్హత వేటు వేయాలని టీడీపీ ఫిర్యాదు చేయాలని నిర్ణియంచుకుంది. ఈ మేరకు సభాపతికి ఫిర్యాదు చేయాలని టీడీపీ నిర్ణయించింది. వైసీపీ గోడ దూకిన టీడీపీ కోటలో చేరిన కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి, మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, ఉండవల్లి శ్రీదేవిపై అనర్హత వేటు వేయాలని స్పీకర్ కి వైసీపీ ఫిర్యాదు చేయగా.. ఇక టీడీపీ గుమ్మం దాటి వైసీపీ ఇంట్లో కాపురం పెట్టిన కరణం బలరామ కృష్ణమూర్తి, వల్లభనేని వంశీ మోహన్, మద్దాల గిరి, వాసుపల్లి గణేష్ కుమార్ పై వేటు వేయాలని టీడీపీ కోరుతోంది. జనసేన ఎమ్మెల్యేరపైనా అనర్హతా వేటుకు సిఫారసు చేయనున్నారు. నాలుగేళ్ల కిందటే ఐదుగురూ టీడీపీ నుంచి వైసీపీ వైపుగా నడచారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థికి వైసీపీ ఎమ్మెల్యేలు ఓటు వేశారు . అందుకే ఆ నలుగురు ఎమ్మెల్యేల మీద వైసీపీ అనర్హత వేటు కోరుతోంది. ఈ నలుగురు కూడా గత ఏడాది మార్చినే విప్ ను ఉల్లంఘించారు. కానీ మరో నెలలో ఎన్నికల షెడ్యూల్ వస్తుందన్న సమయంలో అనర్హతా వేటుక ?సిఫారసు చేశారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు ఎత్తులు పై ఎత్తులతో ఈ అనర్హత వేటు అంశాన్ని తెరమీదకు తెచ్చారు. ఇందులో మరో మతలబు ఉంది. వైసీపీ నలుగురి ఎమ్మెల్యేల మీద అనర్హత వేటు వేస్తే రాజ్యసభ ఎన్నికల్లో టీడీపీ పోటీ చేసినా ఆ నంబర్ తగ్గుతుంది. ఈ విషయాన్ని గ్రహించిన టీడీపీ కూడా తమ ఎమ్మెల్యేలపైనా ఈ ఫిర్యాదు చేసి.. అధికార పార్టీకీ నాలుగు ఓట్లు తగ్గించాలనే ఈ వ్యూహాన్ని అమలు చేశారని అనుకోవచ్చు. నిజానికి ఒక్క స్థానం నుంచి పోటీ చేసినా టీడీపీకి తమకు ఉన్నంత మంది ఎమ్మెల్యేల మద్దతు బయట నుంచి కావాలి. అయినా సరే ఓ స్థానం నుంచి టీడీపీ పోటీ చేసే అవకాశం ఉంది.



# సంపాదకీయం

శనివారం 13-01-2024

## తెరపైకి ఫిరాయింపుల చట్టం

మహారాష్ట్రలో పాలక, ప్రతిపక్ష శివసేన వర్గాల మధ్య పార్టీ ఫిరాయింపుల ఉదంతం ఇంత కాలానికి ఒడ్డుకి చేరుకొన్నది. శివసేన కోసం పోరాటం చేసిన ఉద్ధవ్ ఠాక్రేకు కోలుకోలేని దెబ్బ తగిలింది. మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే వర్గమే నిజమైన శివసేన అని అసెంబ్లీ స్పీకర్ రాహుల్ నార్వేకర్ కీలక నిర్ణయాన్ని వెల్లడించారు. అంతేకాదు. షిండే వర్గానికి చెందిన 16 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలన్న ఉద్ధవ్ వర్గం వాదనను స్పీకర్ తోసిపుచ్చారు. షిండే వర్గానిదే నిజమైన శివసేన అని ఈసీ కూడా స్పష్టం చేసిందన్నారు స్పీకర్. మెజారిటీ వర్గం ఎమ్మెల్యేలు షిండే వైపే ఉన్నారన్నారు. 2018 నాటి నాయకత్వ నిర్మాణం శివసేన రాజ్యాంగానికి అనుగుణంగా లేదని తెలిపారు. '2018 నాయకత్వ నిర్మాణం శివసేన పక్షప్రముఖ్‌ను అత్యున్నత పదవిగా పేర్కొందన్నారు. అయితే, శివసేన రాజ్యాంగంలో అత్యున్నత పదవి శివసేన ప్రముఖ్ , రాష్ట్రీయ కార్యకారిణి అత్యున్నత అధికారిగా పేర్కొన్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఏక్‌నాథ్ షిండేను తొలగించే అధికారం ఉద్ధవ్ ఠాక్రేకు లేదన్నారు స్పీకర్ నార్వేకర్..స్పీకర్ రాహుల్ నర్వేకర్ దీనిపై ప్రకటించిన తీర్పు ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేకు అనుకూలంగా ఉంటుందని, యథాతథ స్థితిని కాపాడుతుందనేది ఊహించని పరిణామం కాదు. ఒక ప్రభుత్వాన్ని కూలదోసి మరో దానికి ప్రాణం పోయడానికి ఎంఎల్‌ఎలు తాము ఎన్నికైన పార్టీని వదిలిపెట్టి కొత్త పార్టీలో చేరి ఫిరాయింపుకి పాల్పడినప్పుడు రాజ్యాంగం 10వ షెడ్యూలు కింద అటువంటి వారి శాసన సభ్యత్వాల రద్దును కోరుతూ దరఖాస్తులు పెట్టుకోడానికి అవకాశమున్నది. ఫిరాయింపులను నిరోధించి ప్రజల తీర్పును కాపాడడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడం కోసం వచ్చిన ఈ చట్టం కింద ఇటువంటి దరఖాస్తులు దేశంలోని అనేక రాష్ట్రాల్లో దాఖలయ్యాయి. నిర్ణయాధికారం చేతిలో ఉన్న స్పీకర్‌లు నిష్పాక్షికతను కోల్పోయి పాలక పక్ష వ్యవస్థలో భాగం అయిపోడంతో వారు వీటిని అటకెక్కించడం మామూలు అయిపోయింది.మహారాష్ట్ర విషయంలో సుప్రీం కోర్టు పని కట్టుకొని వెంటపడడం, గడువు నిర్ణయించడంతో స్పీకర్ నిర్ణయం తీసుకోక తప్పలేదు. మహారాష్ట్ర అసెంబ్లీలో అపరిష్కృతంగా ఉన్న సభ్యత్వ రద్దు దరఖాస్తులపై నిర్ణయాన్ని నిరవధికంగా వాయిదా వేయడానికి వీలు లేదని గత ఏడాది సెప్టెంబర్‌లో హెచ్చరించిన సుప్రీం కోర్టు అందుకు గడువు కూడా విధించింది. ఫిరాయింపుల నిరోధక చట్టంలో స్పీకర్ ఇన్ని రోజుల్లో నిర్ణయం తీసుకోవాలనే స్పష్టత లేదు. సుప్రీం కోర్టు మొదటిసారిగా మహారాష్ట్ర శివసేన వర్గాల పిటిషన్లపై శ్రద్ధ చూపి స్పీకర్ నిర్ణయం తీసుకొనేలా చేయడం మంచి పరిణామం. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే వర్గమే అసలైన శివసేన పార్టీ అని స్పీకర్ రాహుల్ నర్వేకర్ తీర్పు చెప్పారు. ఆయనే పార్టీ నాయకుడని కూడా నిర్ధారించారు. ఇది ఉద్ధవ్ థాకరేకి అసాధారణమైన దెబ్బ. ఆది నుంచి శివసేన పార్టీకి అన్నీ అయి దానిపై సర్వాధికారాలు అనుభవిస్తూ వచ్చిన థాకరేలు ఇప్పుడు దాని మీద ఆధిపత్యాన్ని కోల్పోతున్నారు.అందుకే స్పీకర్ తీర్పును సుప్రీం కోర్టులో సవాలు చేస్తానని ఉద్ధవ్ ప్రకటించారు. పార్టీలో ప్రత్యర్థి వర్గాలు తలెత్తినప్పుడు ఉద్ధవ్ థాకరే వర్గం తరపు సునీల్ ప్రభు విప్ హోదాను కోల్పోయాడని, ముఖ్యమంత్రి వర్గంవాడైన భరత్ గోగా వాలేనే సాధికారిక విప్ అని కూడా స్పీకర్ స్పష్టం చేశారు. ఆ విధంగా పార్టీని చీల్చి అధికారాన్ని హరించిన ముఖ్యమంత్రి షిండేకి సర్వామోదాన్ని ప్రసాదించారు. తీర్పులో స్పీకర్ ఉపయోగించిన పదజాలమే సుప్రీం కోర్టులో ఉద్ధవ్ కేసుకు బలం చేకూరుస్తుందని నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ నాయకుడు శరద్ పవార్ చేసిన వ్యాఖ్యానం గమనించదగినది. మహారాష్ట్రలో ఎదురులేని శక్తిగా ఉండిన థాకరేల శివసేన గత అసెంబ్లీ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి పీఠంపై పేచీ వచ్చి భారతీయ జనతా పార్టీతో తెగతెంపులు చేసుకోడం, కాంగ్రెస్, ఎన్‌సిపిల మద్దతుతో ఉద్ధవ్ థాకరే ముఖ్యమంత్రిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం తెలిసిందే. బిజెపి చేపట్టిన ప్రతీకార రాజకీయాల్లో భాగంగా 2022 జూన్‌లో శివసేనలో ఏక్‌నాథ్ షిండే నాయకత్వంలో తిరుగుబాటు సంభవించిందిమెజారిటీ శివసేన శాసన సభ్యులను కూడగట్టి ఆ పార్టీలో ఆయన చీలిక తెచ్చారు. పర్యవసానంగా ఉద్ధవ్ థాకరే ప్రభుత్వం కూలిపోయింది. మహావికాస్ అఘాది కూటమి అధికారాన్ని కోల్పోయింది. బిజెపి మద్దతుతో ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వం ఏర్పాటయింది. షిండే, థాకరే వర్గాలు రెండూ ఒకరి మీద ఒకరు శాసన సభ్యత్వాల రద్దు పిటిషన్‌లు వేసుకొన్నారు. 50 మంది సభ్యులుండిన శివసేన చీలిన తర్వాత 40 మంది షిండే వర్గంలో చేరిపోయారు. ఎన్నికల సంఘం శివసేన పార్టీ గుర్తును షిండే వర్గానికి కట్టబెట్టగా పార్టీపై పూర్తి హక్కును స్పీకర్ నర్వేకర్ ఆ వర్గానికే ఇచ్చారు. రెండు వర్గాల్లోని ఏ ఒక్క ఎంఎల్‌ఎ సభ్యత్వాన్ని స్పీకర్ రద్దు చేయకపోడం విశేషం. అధికారం అండతో తమదే పైచేయి చేసుకోగలిగినప్పటికీ ప్రజా న్యాయస్థానంలో దెబ్బతినే ప్రమాదం లేకపోలేదనే స్పృహ ముఖ్యమంత్రి షిండే వర్గంలో లోపించలేదనిపిస్తున్నది. ఈ పరిణామాలన్నీ ఉద్ధవ్ థాకరేకు జనంలో సానుభూతిని పెంచే అవకాశాలున్నాయి.మహారాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు ఈ ఏడాది రెండో సగంలో జరగవలసి ఉన్నాయి. శివసేన వర్గాల సభ్యత్వ రద్దు పిటిషన్లపై ఈ నెల 10 తేదీ లోగా నిర్ణయం తీసుకోవాలని గడువు విధించిన సుప్రీం కోర్టు ఫిరాయింపుల నిరోధ చట్టం అమలులో నిర్లక్ష్యాన్ని సహించబోమని స్పష్టం చేసింది.

## ముస్లీం మైనారిటీ సమావేశమును విజయవంతం చేయండి...



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- జనవరి 12 డోన్ పట్టణంలో శనివారం ఉదయం 09.30గంటలకు ముస్లిం మైనార్టీ సోదరులకు డోన్ పట్టణంలోని సాయి ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటుచేసిన ముస్లిం మైనారిటీ సభ ఏర్పాటు చేయడం జరుగుతుంది ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా మాజీ శాసనమండలి చైర్మన్ షరీఫ్, డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి హాజరవుతారు. కావున డోన్ నియోజకవర్గంలోని ముస్లిం మైనార్టీ సోదరులందరూ పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసీనదిగా కోరుతున్నామని ముస్లీం మైనారిటీ నాయకులు తెలిపారు. ఈ సమావేశంలో ముస్లీం మైనారిటీ నాయకులు అల్లాబకాష్, నజీర్,జబ్బర్, నంద్యాల జిల్లా టిడిపి టి.ఎన్.టి.యు.సి అధ్యక్షులు అజీజ్,డోన్ పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ, డోన్ పట్టణ టిడిపి మైనారిటీ కమిటి అధ్యక్షులు మస్తాన్, మైనారిటీ కమిటి నాయకులు సర్దార్ పాష, జలీల్,ఐటిడిపి హుస్సేన్ పీరా, డోన్ పట్టణ మైనారిటీ ప్రధాన కార్యదర్శి అలీబాబా,గౌస్,ఐటిడిపి మాబు హుసేన్ తదితర ముస్లిం మైనారిటీ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రియాంక గాంధీ బర్త్ డే వేడుకలు





విభారె న్యూస్ జనవరి 12 కర్నూలు (జిల్లా ప్రతినిధి). అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ యువ నాయకురాలు శ్రీమతి ఇందిరా గాంధీ ప్రతిరూపం శ్రీమతి ప్రియాంక గాంధీ బర్త్ డే వేడుకలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కే బాబురావు సూచన మేరకు పార్టీ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ఘనంగా జరిగినవి. ముందుగా నాయకులు కార్యకర్తలు పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ప్రియాంక గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు జాన్ విల్సన్, మాజీ మంత్రివర్యులు మూలింటి మారెప్ప,పీసీసీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎస్ ప్రమీల, జిల్లా సేవాదళ్ అధ్యక్షురాలు ఏ వెంకట సుజాత, మైనార్టీ సెల్ సిటీ అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్ డిసిసి కార్యదర్శి ఎజాస్ అహ్మద్ మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాద్రి పాషా ఎస్సీ సెల్ డబ్ల్యూ సత్యరాజు కాంగ్రెస్ నాయకులు ఎన్ సి బజారన్న, చంద్రశేఖర్, నవీద్, వసి బాషా, జోసెఫ్ నోయల్, వసీం, డేవిడ్ పాల్ ఐఎన్టీయూసీ నాయకులు ఆనందం, ఆశీర్వాదం, రాముడు, రవి మహిళా కాంగ్రెస్ కె.వి లక్ష్మి లలిత కరుణమ్మ హైమావతి ఎల్లమ్మ మొదలగు వారు పాల్గొన్నారు

## యూటీఎఫ్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి,మైనేని వెంకట రత్నం వర్ధంతి....



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- జనవరి 12 డోన్ పట్టణం యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో జాతీయ యువజన దినోత్సవం గా స్వామి వివేకానంద జయంతి, ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార వాణి ' ఐక్య ఉపాధ్యాయ' పత్రిక ప్రధాన సంపాదకులుగా పత్రిక నిర్వహించిన మైనేని వెంకట రత్నం గారి వర్ధంతి సందర్భంగా రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు వెంకట సుబ్బారెడ్డి, జిల్లా కార్యదర్శి బివై సుబ్బారాయుడు, పూర్వ జిల్లా గౌరవాధ్యక్షులు బాబు,జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్యం శెట్టి, సహాధ్యక్షులు రామమూర్తి, వారి చిత్రపటాలకు పూలమాల సమర్పించి నివాళులర్పించారు. అతి చిన్న వయసులోనే ఆధ్యాత్మిక మార్గంలో అడుగు పెట్టిన మహనీయుడు వివేకానంద అని, ఓడిపోతానన్న భయంతో ప్రయత్నించకపోవడం కన్నా, ప్రయత్నించి ఓడిపోవడం మేలు అంటూ యువతకు స్ఫూర్తి నింపి, భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద గారే అని కొనియాడారు. అలాగే మైనేని వెంకట రత్నం గారు పోరాటాలకు పదునుపెడుతూ, విద్యా రంగంలో వస్తున్న మార్పులకు ప్రత్యామ్నాయం చూపుతూ విద్యా విషయక పత్రికల్లో సాటిలేని మేటి పత్రికగా తీర్చిదిద్దారు. ఐక్య ఉపాధ్యాయ పత్రికలో ఉద్యమ వార్తలే కాక ప్రశ్నోత్తరాలు, గుసగుసలు శీర్షికలతో పాటే విద్యా రంగం ఎదుర్కొంటున్న సమస్యలు నిరంతరం అధ్యయనం చేస్తూ, ఉపాధ్యాయుల్లో ఉద్యమ చైతన్యం, సృజనాత్మకత, సామాజిక స్పృహ పెంపొందించేలా ఆయన రచనలు వుండేవి. గుసగుసలు శీర్షిక అవినీతి అధికారుల గుండెల్లో రైళ్ళు పరుగేత్తిన్చేది. చివరగా అయన 1990 జనవరి 12న నెల్లూరు లో జరిగిన జన విజ్ఞాన వేదిక చెకుముకి ప్రారంభ సన్నాహక సమావేశంలో పాల్గొని, పత్రిక ఎలా నిర్వహించాలా అని పలు సూచనలు చేసి, నెల్లూరు నుండి విజయవాడ వెళ్తూ, మార్గ మధ్యలో రైల్లో గుండెపోటు వచ్చి, ఒంగోలులో చికిత్స పొందుతూ మరణించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలరంగారెడ్డి, జగన్నాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సేవచేయడం దేవుడిచ్చిన వరం:అభిరుచి మదు

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 12-.పేదలకు సేవ చేయడం దేవుడు ఇచ్చిన వరమని నంద్యాల బీజేపీ కన్వీనర్ అభిరుచి మదు పేర్కొన్నారు.సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నూనె పల్లె,హరిజన వాడలో పదకొండు వందల మందికి మహిళలకు చీరెలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సేవ చేయడం దేవుడు ఇచ్చిన వరం అన్నారు.వ్యాపారంలో సంపాదించిన డబ్బు కంటే సేవలోనే తృప్తి ఉందని అన్నారు.రాజకీయాలకు అతీతంగా పేదవారికి సేవ చేస్తున్నానని అన్నారు.సంక్రాంతి పండుగకు మహిళలకు తనకు తోచిన విధంగా గోస్పా డు,నంద్యాల లోని నూనె పల్లె,హరిజన వాడ లో చీరెలు పంపిణీ చేశామన్నారు.పట్టణంలో మరిన్ని ప్రాంతాల్లో చీరెలు పంపిణీ చేస్తానని పేర్కొన్నారు.ప్రజలు ఊహించని విధంగా పలు సేవాకార్యక్రమాలు చేస్తానని అన్నారు.ప్రజలందరి ఆశీస్సులు కలగాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి నూనె పల్లె నాయకులు మద్దిలేటి,కృష్ణారెడ్డి,మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు స్వాతి,రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు శ్రీ లక్ష్మి,బాలముని , బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## శుక్రవారం రాహుకాల సమయంలో ఘనంగా మహా గౌరీ అమ్మవారికి పూజలు..



విభారెన్యూస్‌జనవరి12 కర్నూలు (జిల్లా ప్రతినిధి).శుక్రవా రం రాహుకాల సమయంలో శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయంలో మహా గౌరీ అమ్మవారి సన్నిధిలో రాహు కాల, దుర్గా పూజ, లలితా సహస్ర నామ పారాయణం జరిగినది.

## రాష్ట్రస్థాయి ఉత్తమవిద్యార్థి పురస్కారానికి కంబాలదిన్నె విద్యర్థి ఎంపిక



పెద్దకడబూరు జనవరి12 ( విభారె న్యూస్) పెద్దకడబూరు మండల పరిధిలోన కంబాలదిన్నె గ్రామానికి చెందిన చాకలి రామదాసు మనుమడు నగేష్ అనే విద్యార్థి ఆంధ్రప్రదేశ్ ఉత్తమ విద్యార్థి పురస్కారం 2024 కి గాను చిత్తూరు జిల్లా తరుపున రాష్ర స్థాయి ఉత్తమ విద్యర్థి పురస్కరానికి 2వసారి ఎ.ఎమ్. నగేష్ బాబు (కంబలదిన్నె ) ఎంపిక అయ్యారు. ఆనర్స్ డిగ్రీ ( ఇన్ టిటిడి ) చేసిన ఈ విద్యార్థి ఇప్పటికే ""రాయలసీమ పరిరక్షణ సమితి"""" (విద్యావిభాగం) లో సభ్యుడిగా కొనసాగుతున్నాడు కంబాలదిన్నె గ్రామానికి చెందిన యువకుడు రాష్ట్రస్థాయి విద్యార్థిగా ఎంపికైనందుకు కంబాలదిన్నె గ్రామ ప్రజలందరూ హర్ష వ్యక్తం చేశారు గ్రామ పెద్దలు కేకే సంజీవరావు శుభాకాంక్షలు తెలియజేశారు

## నూతన కూరగాయల మార్కెట్ కు ఆరు కోట్లు మంజూరు...



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- జనవరి 12 డోన్ పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న కూరగాయల మార్కెట్ కు ఆంధ్రప్రదేశ్ కోఆపరేటివ్ బ్యాంక్ మరియు కర్నూలు జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ద్వారా ఆరు కోట్లు మంజూరు చేశారు. మొదటి విడతగా కోటి 48 లక్షల 32000 చెక్కును ఉమ్మడి కర్నూలు జిల్లా కేడీసీసీ బ్యాంక్ అధ్యక్షురాలు ఎస్వీ విజయ మనోహరి చేతులమీదుగా డోన్ మున్సిపల్ కమిషన వెంకటరామిరెడ్డి కి శుక్రవారం డోన్ పట్టణంలో స్థానిక కేడీసీసీ బ్యాంకు నందు అందజేశారు ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది రామాంజనేయులు, సీమ సుధాకర్రెడ్డి,విజయ్ కుమార్,సునీల్ కుమార్, లక్ష్మీనారాయణ, హరి ప్రసాద్, హనుమంతు రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కోట్రికేహరికిషన్, జాకీర్ తదితరులు పాల్గొన్నారు

## గుంజేపల్లిలో కొనసాగిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

### ఘనంగా నిర్వహించిన సర్పంచ్ సంధ్యలక్ష్మి,శివ శంకర్



ముదిగుబ్బ జనవరి 12 వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్య క్రమానికి విచ్చేసిన వాహనా నికి గుంజేపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ సంధ్య లక్ష్మి శివశంకర్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు వీకసిత్ భారత్ సంకల్పయాత్ర అధికారులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల స్థాయి అధికారులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక పథకాల గురించి వివరించారు. అలాగే కేంద్ర ప్రభుత్వము రాష్ట్రంలో దేశంలో 17 పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు వారి అభివృద్ధిని కోరుకునే విధంగా అందుబాటులో ఉండే ఈ కార్యక్రమాల ద్వారా గ్రామ అభివృద్ధి తో పాటు దేశ అభివృద్ధి జరగాలన్న మొక్క ఉద్దేశంతో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ద్వారా కేంద్ర ప్రభుత్వం పథకాలను వివరిస్తూ ఇంకా ఎవరైనా అర్హులై ఉండి ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకో లేకపోతే ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పథకాలను ప్రజల ముంగటికి తీసుకెళ్లి సంబంధించిన అధికారుల ద్వారా కార్యక్రమా లనుప్రజలకుఅందేవిధంగా చూడాలని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామనిప్రజలకు అధికారులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బంది అగ్రికల్చర్ అగ్రికల్చర్ మండల అధికారులు ఉపాధి హామీ పథకం సిబ్బంది మండల వైద్యాధికారి, బ్యాంకు సిబ్బంది సర్పంచ్ సచివాలయ ఉద్యోగులు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన గూటికి ముద్రగడ...



కాకినాడ, జనవరి 12, కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం రాజకీయాల్లోకి పున:ప్రవేశం చేయబోతున్నారా..? ఆయన కానీ ఆయన కుమారుడు గిరిరావు కానీ ఇంతకీ ఏ పార్టీ నుంచి ముందుకు రానున్నారు..? మొన్నటి వరకు వైసీపీ నాయకుల మంతనాలు.. ఇప్పుడు తాజాగా టీడీపీ, జనసేన పార్టీల్లో ఉన్న కాపు నాయకులు వరుసగా ముద్రగడను కలవడం ముద్రగడ రాజకీయ రంగప్రవేశంపై తీవ్ర చర్చ జరుగుతోంది. అయితే ముద్రగడ మాత్రం తన మౌనం వీడడం లేదు. ఆయన అసలు రాజకీయ పరిస్థితులపై మాట కూడా మాట్లాడడం లేదు. నూతన సంవత్సరం సందర్భంగా ముద్రగడ పద్మనాభం కుమారుడు మాత్రం నాన్న ఆదేశిస్తూ పోటీకి సిద్ధం అంటూ ప్రకటించారు. అంతేకాదు గత కొన్నేళ్లుగా రాజకీయ నాయకులకు దూరంగా ఉన్న ముద్రగడ కుటుంబం జనవరి ఒకటో తేదీన ముద్రగడ పద్మనాభం తనకు శుభాకాంక్షలు తెలిపేందుకు ఆయన ఇంటికి వచ్చిన వారందరికీ అందుబాటులో ఉండి అందరినీ కలవడం ముద్రగడ పద్మనాభం రాజకీయ పున:ప్రవేశం కచ్చితమే అంటున్నారు.ముద్రగడ పద్మనాభం కుటుంబం జనసేన పార్టీలోకి రావాలంటూ జనసేనకు చెందిన కాపు ముఖ్య నాయకులు ముద్రగడ పద్మనాభంను కలిసి కోరినట్లు తెలుస్తోంది. జనసేన అధినేత పవన్ కల్యాణ్ రాసిన లేఖను ముద్రగడకు అందించారు. బలిశెట్టి శ్రీనివాస్‌తోపాటు పలువురు జనసేన నాయకులు వచ్చి ముద్రగడను పార్టీలోకి ఆహ్వానించారు. అంతేకాకుండా త్వరలోనే జనసేన అధినేత పవన్ కల్యాన్ కిర్లంపూడి వచ్చి ముద్రగడను కలుస్తానని చెప్పారని జనసేన నాయకులు చెబుతున్నారు.గత రెండు నెలలుగా ముద్రగడ పద్మనాభం వైసీపీలో చేరుతున్నారంటూ విపరీతంగా ప్రచారం జరిగింది. ఉభయగోదావరి జిల్లాల ఇంచార్జ్ ఎంపీ మిథున్ రెడ్డి ముద్రగడను కలిసి చర్చలు జరిపారు కూడా.. త్వరలోనే ముద్రగడ పద్మనాభం వైసీపీలో వస్తున్నారని, ఆయన్ను కానీ ఆయన కుమారుడిని కానీ పిఠాపురం నియోజకవర్గం నుంచి బరిలో నిలుపుతారని జోరుగా ప్రచారం కూడా జరిగింది. అయితే అనూహ్యంగా పిఠాపురం నియోజకవర్గ ఇంచార్జ్‌గా కాకినాడ ఎంపీ వంగా గీతను ప్రకటించింది వైసీపీ అధిష్ఠానం. ఈ క్రమంలోనే మళ్లీ కాకినాడ ఎంపీగా ముద్రగడను రంగంలోకి దింపుతారని మరో రకం ప్రచారం ఊపందుకుంది. కానీ అటు వైసీపీ నుంచి కానీ, ఇటు ముద్రగడ నుంచి కానీ ఎటువంటి ప్రకటన వెలువడలేదు. తాజాగా జనసేన నాయకులు ముద్రగడను కలవడం, అదే విధంగా జగ్గంపేట మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నేత జ్యోతుల నెహ్రూ కూడా ముద్రగడ పద్మనాభంను కలవడం అసలు ఆయన ఏ పార్టీవైపు మొగ్గుచూపుతున్నారన్నది అర్థం కాని పరిస్థితి ఉంది. ఇదిలా ఉంటే ఆయన కుమారుడు మాత్రం నాన్నగారు ఏం ఆదేశిస్తే ఆప్రకారమే ముందుకు వెళ్తామని చెబుతున్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆయన అధికారంలో ఉండగా కాపులను పోలీసులతో అణిచి వేసేందుకు తీవ్రంగా ప్రయత్నించారని, అంతేకాకుండా ఉద్యమాన్ని భుజానికెత్తుకుని కాపుల అభ్యున్నతి కోసం ప్రయత్నిస్తున్న తనను అనేక విధాలుగా వేధించారని, కాపు ఓటు బ్యాంకుతో గద్దెనెక్కి ఆతరువాత కాపులను మర్చిపోయారని ఆయన సంధించిన లేఖలో పలు అంశాలను సూటిగా ప్రశ్నించారు. ప్రతి సందర్భంలోనూ ఆయన తన లేఖల ద్వారా చంద్రబాబును ప్రశ్నించారు. అదేవిధంగా ఒకదశలో చంద్రబాబు కాపులను నమ్మించి మోసం చేశారని విమర్శించారు.అదేవిధంగా పవన్ కల్యాణ్ వారాహి యాత్ర సందర్భంగా కాకినాడ బహిరంగ సభలో పరోక్షంగా ఓ పెద్దాయన అంటూ చేసిన విమర్శలపైనా అంతే ఘాటుగా స్పందించారు. పవన్ కల్యాణ్ కాపులను నమ్మించి వంచన చేసిన చంద్రబాబుతో అంటకాగుతున్నారని మండిపడ్డారు. అదేవిధంగా కాపులకు జగన్ ప్రభుత్వం అండగా నిలవాలని ముఖ్యమంత్రి జగన్‌కు బహిరంగ లేఖ ద్వారా సూచించారు. ఈనేపథ్యంలోనే ఒక దశలో ముద్రగడ వైసీపీకు అనుకూలంగా ఉన్నారన్నచర్చ జరిగింది. ఇంతకీ ముద్రగడ ఏపార్టీలో చేరతారు అన్న సందిగ్ధత కొనసాగుతుండగా ఆయన మౌనం వీడి ముందుకు వస్తేనే తెలిసే అవకాశాలున్నాయి.

# రాజోలు లో రాజసం ఎవరిది...

కాకినాడ, జనవరి 12, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఎస్సీ రిజర్వుడు స్థానాల్లో ఒకటైన రాజోలు నియోజకవర్గం 2019 ఎన్నికల ఫలితాల్లో వార్తల్లో నిలిచింది. గత సార్వత్రిక ఎన్నికల్లో పోటీచేసిన జనసేన పార్టీ రాష్ట్రంలో గెలిచిన ఏకైక నియోజకవర్గం రాజోలు.. పార్టీ అధినేత సైతం రెండు చోట్ల పోటీచేసి ఓటమి పాలైన పరిస్థితి ఉండగా నూతనంగా ఏర్పడ్డ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలులో మాత్రం ఆ పార్టీ విజయకేతనం ఎగురవేసింది.గెలిచిన ఏడాది కాలంలోనే వైసీపీ వైపు వెళ్లిన ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు ఈసారి వైసీపీ నుంచి బరిలోకి దిగుతారని అంతా అంచనా వేస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గ ఇంచార్జ్‌ల జాబితా విడుదల చేసిన వైసీపీ అధిష్టానం రాజోలు నియోజకవర్గ ఇంచార్జ్‌ను ఇంకా నియమించలేదు.జనసేన పార్టీ గెలిచినా ఆపార్టీ తరపున గెలిచిన ఎమ్మెల్యే పార్టీలో లేకపోవడంతో ఈసారి మళ్లీ పార్టీ జెండా ఎగరేలాయని కసిగా పనిచేయాలని సన్నద్ధమవుతున్నారు జనసైనికులు. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో జనసేనకు సరైన నాయకుడు అక్కడ లేకపోవడం పెద్ద మైనస్‌గా చెప్పుకుంటున్నారు. అయితే రాపాక కుటుంబానికి చెందిన చింతలపూడి సర్పంచ్ డాక్టర్ రాపాక రమేష్ జనసేన పార్టీ కోసం పనిచేయడం,, వైసీపీ నుంచి జనసేనలోకి వచ్చేసిన బంతు రాజేశ్వరరావు జనసేన టిక్కెట్టు కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.2019 ఎన్నికల్లో జనసేన పార్టీ తరపున పోటీ చేసిన గెలిచిన రాపాక వరప్రసాదరావు వైపీపీ గూటికి చేరారు. రాష్ట్రంలో జనసేన తరపున గెలిచిన ఏకైక ఎమ్మెల్యే స్థానం కావడంతో దీనికి స్థానిక జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు జీర్ణించుకోలేక పోతున్నారు. ఈనేపథ్యంలనే రాబోయే ఎన్నికల్లో ఏది ఏమైనా జనసేన పార్టీను గెలిపించుకోవాలన్న లక్ష్యంతో పని చేస్తున్నాయి. అయితే జనసేన పార్టీ విజయం వెనుక జనసేన ఓటు బ్యాంకుతోపాటు రాపాకకున్న ఓటు బ్యాంకు కారణమని, అంతేకానీ కేవలం జనసేనతోనే విజయం లభించలేదని చెబుతున్నారు. మొదటి దశ వారాహి యాత్ర సందర్భంగా మలికిపురంలో నిర్వహించిన బహిరంగ సభ రాజోలు జనసేన కేడర్‌లో నూతన ఉత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ చీకట్లో చిరుదీపంలా రాజోలు విజయం కనిపించిందని, ఇంతటి విజయాన్ని అందించిన రాజోలు నియోజకవర్గ ప్రజలకు తానెప్పుడూ రుణపడి ఉంటానని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో మరింత ఉత్సాహంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. రాజోలు నియోజకవర్గంలో టీడీపీ తరపున నియోజకవర్గ ఇంచార్జ్‌గా సీనియర్ మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు వ్యవహరిస్తున్నారు. 2014 ఎన్నికల్లో రాజోలు నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన సూర్యారావు పార్టీకి మరింత బలాన్ని పెంచారు. ప్రస్తుతం రాజోలులో టీడీపీ కూడా మంచి పట్టున్న పరిస్థితే కనిపిస్తోంది. అయితే జనసేన, టీడీపీ పొత్తులో ఏ పార్టీ ఇక్కడి నుంచి పోటీచేస్తుందన్నది ఇంతవరకు క్లారిటీ లేకపోగా వారాహి యాత్ర టైంలో పవన కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు ఇక్కడి నుంచి జనసేన మాత్రమే పోటీ చేస్తుందని ఆ పార్టీ నాయకులు చెబుతున్నారు.రాజోలు నియోజకవర్గం అనగానే విభిన్న తీర్పులు ఇచ్చే నియోజకవర్గంగా పేరుంది. 2004 వరకు జనరల్ స్థానంగా ఉన్న రాజోలు నియోజకవర్గాల పునర్విభజన తరువాత ఎస్సీ రిజర్వుడుగా మారింది. 2004లో కాంగ్రెస్ పార్టీ తరపున సీనియర్ కాంగ్రెస్ నేత అల్లూరి కృష్ణంరాజు ఎమ్మెల్యేగా ఒకసారి ప్రాతినిధ్యం వహించారు. రిజర్వుడు స్థానం అయ్యాక 2009లో కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా రాపాక వరప్రసాదరావు ఎన్నికయ్యారు. 2014 ఎన్నికల్లో టీడీపీ తరపున గొల్లపల్లి సూర్యారావు, వైసీపీ తరపున బంతు రాజేశ్వరరావు తలపడ్డారు. ఈ ఎన్నికల్లో 4683 ఓట్లు మెజార్టీతో గొల్లపల్లి సూర్యారావు గెలుపొందారు. 2019 ఎన్నికల్లో వైసీపీ తరపున మళ్లీ బంతు రాజేశ్వరరావుకే అవకాశం ఇవ్వగా తొలిసారి జనసేన తరపున మాజీ ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు 1,167 ఓట్లు పైచేయి సాధించి గెలుపొందారు. ఈసారి సీన్ రివర్స్‌లో కనిపిస్తుంది.. జనసేన తరపున బంతు రాజేశ్వరరావు పోటీలో దిగే అవకాశాలుండగా వైసీపీ అభ్యర్థిగా రాపాక వరప్రసాదరావు బరిలో దిగే అవకాశాలున్నాయి.

# కడప నుంచి షర్మిళ..?



కడప, జనవరి 12, ఏపీలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న అన్ని ప్రధాన పార్టీలు అభ్యర్థుల ఎంపికపై పక్కాగా ప్రణాళికలతో ముందుకెళ్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికలకే కాకుండా లోక్‌సభ ఎన్నికల కోసం ఆయా పార్లమెంటు స్థానాల్లో అభ్యర్థుల ఎంపిక కసరత్తు మొదలు పెట్టారు. ఈ క్రమంలోనే ఇటీవలే కాంగ్రెస్‌లో చేరిన షర్మిల తాను పోటీ చేసే స్థానంపై తర్జన భర్జన పడుతున్నారు. అసెంబ్లీకి వెళ్లాలా.. లేక పార్లమెంటుకు వెళ్లాలా అన్న సందిగ్ధంలో ఉన్నారు. అయితే ఆమె సన్నిహితుల సమాచారం మేరకు వైఎస్ షర్మిల కడప పార్లమెంటు సెగ్మెంట్ నుంచి బరిలో ఉండనున్నట్లుగా తెలుస్తోంది. ప్రస్తుతం అక్కడ సిట్టింగ్ ఎంపీగా వైసీపీ నుంచి అవినాష్‌రెడ్డి మరో సారి పోటీకి సిద్ధంగా ఉన్నారు. బలాబలాల పరంగా ఆ పార్లమెంటు పరిధిలో వైసీపీకి బలమైన ఓటు బ్యాంకు ఉంది. దీంతో కాంగ్రెస్ అక్కడ బలమైన ప్రత్యర్థిని బరిలోకి దింపేందుకు ప్రయత్నాలు చేస్తోంది.వైఎస్ఆర్ వారుసురాలిగా రాజకీయాల్లోకి వచ్చిన షర్మిలను కడప నుంచి బరిలోకి దింపితే అవినాష్ రెడ్డికి ధీటుగా ఉంటుందని భావిస్తున్నారు. ఈ క్రమంలో అసలు షర్మిల ఎక్కడి నుంచి బరిలోకి దిగుతారు, ఎన్నికలు దగ్గర పడిన వేళ ప్రజల్లోకి వెళ్లారా.. అన్నది సస్పెన్స్‌గా మారింది. ఇప్పటికే తన తండ్రి హత్యపై ఉన్న అనుమానాలతో అవినాష్ రెడ్డిపై కోపంతో రగిలిపోతున్న వివేకానంద రెడ్డి కూతురు సునీత కూడా కాంగ్రెస్ నేతలతో షర్మిలను కడప నుంచే పోటీలో ఉంచాలని సూచించినట్లుగా తెలుస్తోంది. తాజా పరిణామాల నేపథ్యంలో షర్మిల కూడా అక్కడి నుంచి పోటీ చేయాలని, అందుకు అనుగుణంగా కడప నేతలతో మంతనాలు కొనసాగిస్తున్నారని సమాచారం. డప పార్లమెంట్ స్థానం వైఎస్ ఫ్యామిలీకి కంచుకోట. గతంలో వైఎస్ఆర్, వైఎస్ వివేకనంద రెడ్డి, జగన్ , అవినాష్ రెడ్డి... ఇలా వైఎస్ కుటుంబ సభ్యులు కడప పార్లమెంట్ స్థానానికి ప్రతినిధ్యం వహించారు. వైఎస్ అవినాష్ రెడ్డి ప్రస్తుతం కడపగా ఎంపీగా ఉన్నారు. ఆయన్ను వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేయించాలని జగన్ చూస్తున్నారు. అవినాష్ రెడ్డిని జమ్మలమడుగు అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేయిస్తారని సమాచారం. కడప ఎంపీగా కుటుంబ సభ్యుడైనా డాక్టర్ అభిషేక్ రెడ్డిని బరిలోకి దిగుతారనే ప్రచారం జరుగుతుంది. 2019 ఎన్నికల సమయంలోనూ అభిషేక్ రెడ్డి పేరు రాజకీయంగా తెర మీదకు వచ్చింది. కాని ఆ ఎన్నికల్లో అవినాష్ రెడ్డి వైపే జగన్ మొగ్గు చూపారు. ప్రస్తుతం అభిషేక్ రెడ్డి సింహాద్రిపురం, లింగాల మండలాల వైసీపీ బాధ్యతలను పర్యవేక్షిస్తున్నారు. దీంతో అభిషేక్ రెడ్డి వచ్చే ఎన్నికల్లో కడప ఎంపీగా పోటీ చేయడం ఖాయమని అందరూ అనుకున్నారు. కాని షర్మిల కడప ఎంపీగా కాంగ్రెస్ పార్టీ నుంచి బరిలోకి దిగితే.. జగన్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో అని ఆసక్తికరంగా మారింది.రాజకీయాల్లో సెంటిమెంట్‌కు తావు లేదనే విషయం జగన్‌కు బాగా తెలుసు. షర్మిలను ధీటుగా ఎదుర్కొనకపోతే అది మొదటికే మోసం వస్తుందని.. అందుకే బలమైన అభ్యర్థిని ఆమెపై దించుతారని టాక్ అధికార పార్టీలో నడస్తోంది. నిజంగానే షర్మిల కడప బరిలో ఆమెపై వైఎస్ భారతిని సైతం పోటీకి దించడానికి జగన్ సిద్ధంగా ఉన్నారని సమాచారం.అంతకుమించి వ్యూహాన్ని అమలు చేస్తారని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. షర్మిల అడుగులు బట్టి జగన్ వ్యూహాలు ఉంటాయని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. మరి షర్మిలపై జగన్ ఎలాంటి రాజకీయ వ్యూహాలను అమలు చేస్తారో చూడాల్సి ఉంది.ది ఏమైనా.. కడప ఎంపీ బరిలో ఎవరెవరో నిలుస్తారో.. నిలిచి గెలుస్తారో మరికొన్ని నెలలు ఆగాల్సిందే.

# మరోసారి తెరపైకి ప్రత్యేక హోదా

గుంటూరు, జనవరి 12,ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరోసారి తెరపైకి ప్రత్యేక హోదా.. ఎన్నికల వేళ మళ్లీ బ్యానర్ ఐటమ్‌గా మారిపోయింది. స్పెషల్ స్టేటస్‌ను ఇన్నాళ్లు కోల్డ్ స్టోరేజీలో పడేసిన పార్టీలు.. ఇప్పుడు దుమ్ము దులిపి రెడీ చేస్తున్నాయి రాజకీయ పార్టీలు. 2019 ఎన్నికల సమయంలో వినిపించిన హోదా పదం.. ఇప్పుడు మళ్లీ ప్రతిధ్వనిస్తోంది. కారణం.. ఎన్నికల జాతరలో ఓట్లు కొల్లగొట్టడానికీ..! ప్రధాన పార్టీలు హోదాను ఆయుధంగా మలచుకోవాలని సంసిద్ధమవుతుంటే.. ప్రజాసంఘాలు మాత్రం ప్రశ్నించేందుకు సిద్ధమవుతున్నాయి.ఓటుకి.. హోదాకి ఏదో అవినాభావ సంబంధం ఉన్నట్టు కనిపిస్తోంది. ఎప్పుడు ఓటు అన్న పదం వినిపిస్తుందో అప్పుడు హోదా అన్న వాదన తెరపైకి వస్తోంది. ఏపీకి ప్రత్యేక హోదా.. ఇది పాతపాటే. కానీ మళ్లీ కాస్త సౌండ్ పెంచుకుని రీసౌండ్ చేస్తోంది. టీడీపీని కార్నర్ చేస్తూ అధికార వైసీపీ మళ్లీ ఆరోపణాస్త్రాలు సంధించింది. అంతా చంద్రబాబే చేశారు.. ఆయన కారణంగానే హోదా వెనక్కి పోయిందని ఆరోపించారు మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్. స్పెషల్ ప్యాకేజీకి అంగీకరించి హోదాను అటకెక్కించారని మండిపడ్డారు బుగ్గన. ఏపీని అప్పుల పాలు చేశారన్న చంద్రబాబు కామెంట్లపైనా కౌంటర్ ఇచ్చారు బుగ్గన రాజేంద్రనాథ్. టీడీపీ హయాంలో చేసిన అప్పులు, స్థూల ఉత్పత్తిని అంకెలతో సహా వివరించారు.ఆంధ్రప్రదేశ్‌ను అప్పుల కుప్పగా మార్చింది.. రాష్ట్రానికి హోదా రాకుండా చేసింది ఆ రెండు పార్టీలేనని ఆరోపించారు జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ. హోదా ముగిసిన అధ్యయం కాదని.. కలిసి పోరాడితే కచ్చితంగా సాధ్యమవుతందని ఆశాభావం వ్యక్తం చేశారు. హోదా ఇవ్వకుండా కేంద్రం చేస్తున్న అన్యాయంపై పోరాడే దమ్మున్నోళ్లు కావాలన్నారు ఆంధ్రా మేధావుల ఫోరం అధ్యక్షుడు చలసాని శ్రీనివాస్. హోదా కోసం నీతి, నిజాయితీతో ఎవరు పోరాడుతున్నారో ప్రజలు గమనించాలన్నారు.ఎవరి వాదన వారిదే. క్రెడిట్ కోసం పాకులాటలా మారిపోయింది సిట్యువేషన్. కేంద్రం ముగిసిన అధ్యాయమని చెబుతున్నా.. అన్ని పార్టీలు హోదా పల్లవి అందుకుంటూనే ఉన్నాయి. ఇప్పుడు మళ్లీ అదే జరుగుతోంది. మరి హోదా కోసం నిజంగా ఎవరు పోరాటం చేస్తున్నారు..? ప్రజలు ఎవరి వైపు ఉంటారన్నది చూడాలి..!

# ఎన్నికలకు టీచర్లే...

విజయవాడ, జనవరి 12, ఏపీలో వచ్చే ఎన్నికల కోసం ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. టీచర్లను ఎన్నికల విధుల్లోకి తీసుకోవాలని నిర్ణయించింది. ఈ మేరకు టీచర్లను ఎన్నికల విధుల్లోకి తీసుకునే ప్రక్రియను కూడా ఎన్నికల సంఘం ప్రారంభించింది. సీఈవో ఆదేశాలతో టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ వివరాలు ఇప్పటికే డీఈవోలు సేకరిస్తున్నారు. ఎన్నికల విధులకు సచివాలయ సిబ్బంది సరిపోరని నిన్న సీఈసీ భేటీలో ప్రస్తావన వచ్చింది. దంతో సీఈసీ సూచనలతో జిల్లాల ఎన్నికల అధికారులకు సీఈవో ఆదేశాలు ఇచ్చారు. టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ వివరాలివ్వాలని డీఈవోలకు ఆదేశించారు. ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లుగా టీచర్లను ఈసీ నియమించనుంది.టీచర్లను ఎన్నికల విధుల్లోకి తీసుకోవద్దని ఏపీ ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. వారిలో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉందని గ్రహించిన ప్రభుత్వం ఎన్నికల్లో వారు పని చేస్తే తమకు నష్టం ఉంటుందనే భావనతో వారిని దూరంగా ఉంచిందని ఆరోపణలు వచ్చాయి. ఏపీ ఉచిత, నిర్బంధ విద్య (విద్యా హక్కు చట్టం) నియమాలు–2010కి సవరణ చేసి.. వారికి బోధనేతర పనులను అప్పగించవద్దని, విద్యకు సంబంధించిన కార్యకలాపాలకే పరిమితం చేయాలని నిబంధనలు మార్చింది. కేంద్రం తీసుకొచ్చిన విద్యా హక్కు చట్టం–2009లోని సెక్షన్ 27 ప్రకారం జనాభా గణన, విపత్తు సహాయ విధులు, స్థానిక సంస్థలు, రాష్ట్ర శాసనసభలు, పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన విధులు మినహా విద్యేతర పనులకు వారిని వినియోగించకూడదు. అయితే సెక్షన్–27లోని నిబంధనలకు అనుగుణంగా బోధనేతర పనులు అప్పగించకూడదనే అంశాన్ని బలోపేతం చేసేందుకు సవరణలు తీసుకొచ్చినట్టు రాష్ట్ర ప్రభుత్వం చెప్పింది. టీచర్లను ఎన్నికల విధులకు దూరంగా పెట్టి.. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందిని వినియోగించేందుకు ఈ సవరణ తీసుకొచ్చారనే విమర్శలు వెల్లువెత్తాయి.

# సంక్రాంతికి టీడీపీ.. ఫస్ట్ జాబితా

గుంటూరు, జనవరి 12,తెలుగుదేశం పార్టీ తన తొలి జాబితాను విడుదల చేయనుంది. 20 నుంచి 25 మంది అభ్యర్థులతో సంక్రాంతి నాటికి ఓ జాబితాను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తోంది. ఎటువంటి వివాదాలు లేని, జనసేన కోరుకోని నియోజకవర్గాలను మాత్రమే ఎంపిక చేసి అభ్యర్థులను ప్రకటిస్తారని సమాచారం. కుప్పం నుంచి చంద్రబాబు, టెక్కలి నుంచి అచ్చెనాయుడు, మంగళగిరి నుంచి లోకేష్ వంటి పేర్లు తొలి జాబితాలో కనిపించనున్నాయి. రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో అన్ని సామాజిక వర్గాలకు సంబంధించి అభ్యర్థులు ఉండేలా ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం.టిడిపి అంతర్గతంగా కసరత్తు పూర్తయిన తర్వాత కొన్ని నియోజకవర్గాలపై పార్టీ అభిప్రాయ సేకరణ జరుపుతోంది. ఐవిఆర్ఎస్ విధానంలో ఆయా నియోజకవర్గాల్లో ఫోన్ ద్వారా సర్వే చేస్తున్నారు. పార్టీ సభ్యులతో ఒక సర్వే, సాధారణ ప్రజలతో మరో సర్వే చేస్తున్నారు. క్షేత్రస్థాయి సర్వే కూడా చేయిస్తున్నారు. పండుగకు ముందు.. లేదా తర్వాత జాబితా విడుదలయ్యే అవకాశం ఉంది. జనసేనతో సీట్ల సర్దుబాటు, షెడ్యూల్ విడుదలైన తర్వాత ఫిబ్రవరిలో మళ్లీ జాబితాలు వెలువడతాయని సమాచారం. ప్రస్తుతం చంద్రబాబు ' రా కదలిరా ' పేరిట రాష్ట్రవ్యాప్తంగా బహిరంగ సభలు నిర్వహిస్తున్నారు. 22 పార్లమెంటు నియోజకవర్గంలోని 22 అసెంబ్లీ స్థానాల్లో వీటిని నిర్వహిస్తున్నారు. అయితే ఈ కార్యక్రమం ద్వారా అభ్యర్థుల విషయంలో చంద్రబాబు స్పష్టమైన సంకేతాలు పంపుతున్నారు.ఇప్పటివరకు ఆరు సభలు జరిగాయి. కనిగిరి కి ఉగ్ర నరసింహారెడ్డి, తిరువూరుకు శ్యావలా దేవదత్, అచంటకు పితాని సత్యనారాయణ, ఆళ్లగడ్డకు భూమా అఖిలప్రియ, బొబ్బిలికి బేబీ నాయన, తునికి యనమల దివ్య ఇన్చార్జిలుగా ఉన్నారు. వీరందరూ వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తారని చంద్రబాబు సంకేతాలు పంపారు. మిగతా 16 చోట్ల కూడా చంద్రబాబు సభలు నిర్వహించనున్నారు. అక్కడ ఇన్చార్జిలుగా ఉన్నవారు దాదాపు అభ్యర్థులేనని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఎక్కడ అభ్యర్థుల ఖరారు దాదాపు కొలిక్కి వచ్చిందో.. అక్కడ సభలు నిర్వహణకు సంబంధించి ప్లాన్ చేసుకున్నట్లు తెలుస్తోంది.రాబోయే రోజుల్లో చంద్రబాబు చాలా నియోజకవర్గాల్లో రా కదలిరా కార్యక్రమంలో పాల్గొనున్నారు. గుడివాడకు వెనిగళ్ళ రామ్మోహన్, గంగాధర నెల్లూరుకు డాక్టర్ థామస్, కమలాపురం నియోజకవర్గానికి పుత్తా నరసింహారెడ్డి, అరకు దున్నుదొర, మండపేటకు వేగుళ్ల జోగేశ్వరరావు, పీలేరుకు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, ఉరవకొండకు పయ్యావుల కేశవ్, కోవూరుకు పోలంరెడ్డి దినేష్ రెడ్డి, పత్తికొండకు కెఇ శ్యాంబాబు, గోపాలపురం నియోజకవర్గానికి మద్దిపాటి వెంకటరాజు, పొన్నూరుకు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, మాడుగులకు పివిజి కుమార్, టెక్కలికి అచ్చెన్నాయుడు, ఉంగటూరుకు గన్ని వీరాంజనేయులు, చీరాలకు కొండయ్య యాదవ్ ఇన్చార్జులు గా ఉన్నారు. ఈ నియోజకవర్గాల్లోనే చంద్రబాబు రా కదలిరా సభలు జరగనున్నాయి.

# ఏపీలో వంద ప్లస్ 1,174

నెల్లూరు, జనవరి 12 నేటి పరిస్థితుల్లో వందేళ్లు జీవించడమంటే సామాన్య విషయం కాదు. నేటి జీవనశైలి, ఆహారపు అలవాట్లు, పెరిగిన నాగరికత వంటి కారణాలతో ఎనభై ఏళ్లకే ఎక్కువ మంది తనువులు చాలిస్తున్నారు. కల్తీ ఆహారం కూడా ప్రాణాలను త్వరగా తీసుకెళుతుంది. పాలు కల్తీ.. ధాన్యం కల్తీ...పప్పులు.. ఉప్పులు.. కూరగాయలు.. ఇలా ఒక్కటేమిటి.. అన్నీ కల్తీనే. కల్తీ లేని వస్తువు ఏదీ మార్కెట్ లో దొరకడం లేదు. వాటిని తీసుకుని ఎక్కువ కాలం జీవించకపోవడం ఒక ఎత్తైతే.. చిన్న వయసులోనే రోగాల బారిన పడుతున్నారు. ఇరవై పదులు దాటిన వెంటనే మందులతో బతుకుతున్న వారు కూడా అనేక మంది ఉన్నారు. ఇక మన శరీరానికి సరైన ఎక్సర్‌సైజ్ కూడా ఉండటం లేదు. మొబైల్ ప్రపంచం.. నెట్టింట పనులు చేస్తుండటంతో నడక కూడా కష్టమవుతుంది. కొద్దిపాటి దూరానికే బండి తీసేవాళ్లు అనేక మందిని చూస్తుంటాం. నడక అనేది పూర్తిగా మర్చి పోవడంతో హృద్రోగాలు కూడా వయసుతో నిమిత్తం లేకుండా వస్తున్నాయి. చిన్న వయసులోనే హార్ట్ అటాక్ లు రావడం కూడా ఇందుకు కారణంగా వైద్యులు చెబుతున్నారు. ఏడో తరగతి చదువుతున్న వారికి కూడా గుండెపోటు రావడమేంటోనని తలలు పట్టుకుంటున్నారు వైద్యులు. ఇలా అన్ని రకాలుగా ఆయు:ప్రమాణం పెరిగిందని కొందరు అంటుంటున్నా.. తగ్గిందని మరి కొందరు వాదిస్తున్నారు. ఎనభై ఏళ్లు బతికితే ముక్కున వేలేసుకునే రోజులు వచ్చాయి. అలాంటి పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్ లో ఎక్కువ మంది శతాధిక వృద్ధులు ఉండటం కొంత ఆశ్చర్యంగానూ.. మరికొంత ఆనందం గానూ కనిపిస్తుంది. నాటి తిండి తిని నేటికీ తట్టుకుని వారు ఉన్నారని సంతృప్తి పడేవారున్నప్పటికీ కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులు చెప్పిన లెక్కల ప్రకారం ఏపీలో 1,174 మంది వందేళ్లు దాటిన వృద్ధులున్నారు. వీరికి ఇంటి నుంచి నేరుగా ఓటు వేసే సౌకర్యం కల్పిస్తామని ఎన్నికల అధికారులు చెప్పారు. ఎన్నికల సంగతి అలా ఉంచితే ఏపీలో అంత మంది వందేళ్లు దాటిన వారు ఉండటం ఒకరకంగా సంతోషించదగ్గ విషయమేనన్న కామెంట్స్ వినపడుతున్నాయి. సో.. వారంతా నిండు నూరేళ్లూ జీవించారని ఆనందిం చాల్సిన అంశమే. ఓటు కోసం కాదు కానీ వయసులో పెద్దవారు ఉండటం ఈ సమాజానికి అవసరమన్నది కూడా సైకాలిజిస్టులు చెబుతున్న విషయం

# అంగన్వాడీల ధర్నాకు కాంగ్రెస్ పార్టీ సంఘీభావం..



విభారె న్యూస్ జనవరి 12 కర్నూలు (జిల్లా ప్రతినిధి). అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుచూ గత నెల రోజులుగా చేపట్టిన దీక్షలకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. శుక్రవారం అఖిలపక్ష కమిటీ పిలుపుమేరకు కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో మద్దతు ప్రకటించి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అంగన్వాడీలతో ధర్నా చౌక్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీగా బయలుదేరి అక్కడ నిరసన తెలియజేస్తూ అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సిపిఎం వామపక్ష పార్టీలతో పాటు కాంగ్రెస్ పార్టీ తరఫున కర్నూలు నగర కాంగ్రెస్ అధ్యక్షులు జాన్ విల్సన్ పిసిసి అధికార ప్రతినిధి ఏ కరుణాకర్ బాబు ఫిషనరీస్ డైరెక్టర్ మరియు కిసాన్ సెల్ అధ్యక్షులు పోతుల శేఖర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎస్ ప్రమీల మైనార్టీ సెల్ సిటీ అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్ డిసిసి కార్యదర్శి ఎజాస్ అహ్మద్, మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఖాద్రి పాషా,కాంగ్రెస్ నాయకులు బి సుబ్రహ్మణ్యం,దేవకుమార్ ఐఎన్టీయూసీ నాయకులు ఆనందం జేమ్స్ మహిళా కాంగ్రెస్ లలిత,హైమావతి మొదలగు 50 మంది కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పార్టీపై గౌరవంతో ఆళ్లగడ్డ సభకు వెళ్ళలేదు

## టిడిపి సీనియర్ నాయకులు ఏవి సుబ్బారెడ్డి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 12-తెలుగు దేశం పార్టీ అధిష్టానం ఆదేశిస్తే ఆళ్లగడ్డ నుంచి పోటీ చేసి భారీ మెజారిటీతో గెలిచి చూపిస్తానని టిడిపి సీనియర్ నాయకులు, మాజీ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మెన్ ఏవి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. నంద్యాల సిటీ కేబుల్ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఏవి మాట్లాడుతూ టిడిపి అధిష్టానం ఆదేశిస్తే ఆళ్లగడ్డ నుంచి పోటీ చేసి భారీ మెజారిటీ తో గెలిచి చూపిస్తానన్నారు. ఆళ్లగడ్డ పట్టణంలో నిర్వహించిన రా కదలిరా తెలుగుదేశం పిలుస్తుంది భహిరంగ సభకు పార్టీ పై గౌరవంతో వెళ్లలేదని ఆపే ధైర్యం ఎవరికీ లేదని పేర్కొన్నారు. ఊకదంపుడు బెదిరింపులకు భయపడేది లేదని ఘాటుగా హెచ్చరించారు. ఆళ్లగడ్డలో ఉన్న నా ఇంటికి జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, పరిశీలకులు ప్రభాకర చౌదరి రిక్వెస్ట్ చేసుకోవడంతో సభకు హాజరు కాలేదన్నారు. ఆళ్లగడ్డ సీటు భూమా అఖిలప్రియకు కేటాయిస్తున్నట్లు బాబు చెవిలో చెప్పాడని చెప్పడం విడ్డూరంగా వుందని ఎద్దేవా చేశారు. పార్టీ సిద్ధాంతం ప్రకారం సీటు కేటాయించడం అందరికీ తెలుసన్నారు. నంద్యాల టిడిపి ఇంచార్జీ మార్పు ఫరూక్ కి ఇస్తున్నట్లు అచ్చంనాయుడు ప్రకటిస్తూ లెటర్ ఇచ్చారని అన్నారు. ఆళ్లగడ్డలో అఖిలప్రియకు కాకుండా భూమా కుటుంబ సభ్యులకు ఎవరికి టికెట్టు ఇచ్చినా నా మద్దతు వుంటుందన్నారు. తప్పు చేస్తే కేసు పెడితే ఎవరైనా జైలుకు వెళ్లాల్సిందేనన్నారు. మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ఆరోపించే కోవర్ట్ నేనేనన్నారు. ఆళ్లగడ్డలో జరిగిన బహిరంగ సభ విజయవంతం కావడానికి ఆరు తాలుకాల నుంచి బుడ్డా రాజశేఖర్ రెడ్డి,ఫరూక్, బిసి జనార్ధన్ రెడీ,ధర్మవరం సుబ్బారెడ్డి,గౌరు వెంకటరెడ్డి, గౌరు చరితా రెడ్డి, మాండ్ర శివానందరెడ్డిల సహాయ సహకారాలతో సభ విజయవంతమయిందన్నారు.

# జీతం తక్కువ... చాకిరి ఎక్కువ

**దశాబ్దల కాలంగా చాలి చాలని జీతాలతో నెట్టుకొస్తున్న అంగన్వాడి కార్యకర్తలు.**
**అంగన్వాడీ లకు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు చెల్లించాలని డిమాండ్**
**గత32రోజులుగా పోరుబాట పట్టిన అంగన్వాడి కార్యకర్తలు**





కోసిగి,జనవరి12(విభారె న్యూస్) జీతం తక్కువ , చాకిరి ఎక్కువ చందంగా, చాలి చాలని జీతం ఇచ్చి గొడ్డుచాకిరి చేయించు కుంటున్న ప్రభుత్వం పై అంగన్వాడి లు తిరుగబడి పోరుబాట పట్టారు.గత 32రోజులుగా పలు డిమాండ్లతో పోరుబాట పట్టారు. గత 48 సంవత్సరాలనుండి చిన్నారులు, గర్భిణుల పోషనే పరమావధిగా పనిచేస్తున్న చిత్త శుద్ధితో పని చేస్తున్న అంగన్వాడీ లను ప్రభుత్వం చులకనా చూస్తూ పట్టించు కోవడం లేదు.దశాబ్దాల కాలంగా చాలి చాలని జీతాలు ఇస్తూ జీతం తక్కువ ..చాకిరి ఎక్కువ అన్న చందంగా వీరి జీవితం ముందుకు సాగుతోంది. ఎన్ని ఆందోళనలు చేసినా వీరిగోడు పాలకులకు పట్టడం లేదు. వీరికి ఉద్యోగ భద్రత లేదు.పైగా వీరు ఉద్యోగులు అనిచెప్పి ప్రభుత్వం నుండి వచ్చే అన్ని సంక్షేమ పథకాలు కూడా కట్ చేశారు.బహిరంగ మార్కెట్ లో పెరిగిన ధరలకు అనుగుణంగా బడ్జెట్ పెంచి వీరికి జీతభత్యాలు ఇవ్వాలన్నదే వీరి ప్రధాన డిమాండ్.రకరకాల యాప్ లతో పని భారం పెంచి మానసిక క్షోభకు గురిచేస్తున్నారు.సెంటర్లను బలోపేతం చేయడానికి సరిపోయే నిధులు కేటాయించకుండా లబ్ధిదారులకు నాసిరకం సరుకులు పంపిణీ చేస్తున్నారు.కొత్తగా గర్భిణులకు, బాలింతలకు ఫెస్ యాప్ తీసుకొచ్చారు. అధి పనిచేయక పోయిన తప్పని సరిగా అమలు చేయాలని అధికారులు అంగన్వాడీ లను మానసికంగా వేధింపులకు గురిచేస్తున్నారు.ప్రభుత్వం సెంటర్ల పర్యవేక్షణ పేరుతో ఫుడ్ కమిషనర్, ఎంఎస్ కె , రాజకీయ నాయకులు, అధికారులు విజిట్ల పేరుతో అవమానిస్తూ వేధింపులకు గురిచేస్తున్నారు .డ్యూటీలో వుండి చనిపోయిన వారికి కనీసం మట్టికర్చులకు కూడా ప్రభుత్వం పైసా ఇవ్వడం లేదు. సమాజంలో దినసరి కూలికన్న దుర్భరమైన జీవితం గడుపుతూ కాలం వెల్లుబుచ్చుతున్నారు. ఇప్పటి వరకు ఎన్నో రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెలు చేసినప్పటికీ ప్రభుత్వంలో చలనం లేకపోవడంతో ఆగ్రహించిన అంగన్వాడి కార్యకర్తలు సెంటర్లను మూసివేసి నిరవధిక సమ్మెకు దిగారు. రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ లు గత 32 రోజులుగా పోరుబాట పట్టారు.కర్నూలు నంద్యాల ఉమ్మడి జిల్లాలనుండి దాదాపు 3500 మంది అంగన్వాడి కార్యకర్తలు పోరు బాటలో పాల్గొంటున్నారు..అందులో కోసిగి మండలంలో 69 మంది అంగన్వాడీ కార్యకర్తలు పొరుబాటలో ఉన్నారు ప్రతిరోజు అంబేద్కర్ సర్కిల్ లో ఏర్పాటు చేసిన దీక్షా శిబిరంలో కూర్చుంటున్నారు.కనీసం26 వేలు వేతనం ఇవ్వాలని, తెలంగాణ కన్న అదనంగా వేతనం ఇవ్వాలని,రాష్ట్రంలో అంగన్వాడి లందరికి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా. గ్రాట్యుటీ అమలు చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్ 5 లక్షలు ఇవ్వాలని, వేతనంలో నగం పెన్షన్ ఇవ్వాలని,మినిసెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చి,వర్కర్లతో సమానంగా వేతనం ఇవ్వాలని,మినివర్కర్లకు ప్రమోషన్లు ఇవ్వాలని,హెల్పర్ల ప్రమోషన్లకు వయోపరిమితి 50 సంవత్సరాలకు, పెంచాలని, రాజకీయ జ్యోక్యం అరికట్టాలని డిమాండ్ చేస్తున్నారు.అన్ని యాప్ లు కలిపి ఒకే యాప్ గా మార్చాలని,సర్వీస్ లో వుండి చనిపోయిన అంగన్వాడీ కార్యకర్తల ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని బీమా అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న సెంటర్ అద్దెలు చెల్లించాలని,2017 టి ఏ బిల్లులు, ఇతర బకాయిలు వెంటనే చెల్లించాలని,వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం కల్పించాలని రిటైర్మెంట్ వయస్సు 62 కు పెంచాలని సంక్షేమ పథకాలు అమలు చేయాలని,డిమాండ్లతో పాటూ మరొకొన్ని డిమాండ్లు డిమాండ్ చేస్తున్నారు ప్రతిరోజు వినూత్నమైన నిరసనలు చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో ముందుకు సాగుతున్నారు. వీరికి పలు ఉద్యోగ సంఘాలు కూడా మద్దత్తు తెలుపుతున్నాయి.కోసిగిలో మాత్రం సీఐటీయూ నాయకులు రాముడు, వీరేశ్ ల నేతృత్వంలో, అంగన్వాడీ వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ నాయకులు హెబ్సిబారాణి, లూసమ్మ, వరలక్మి, సుజాత, ఆధ్వర్యంలో కోసిగిలో నిరవధిక సమ్మె ముందుకు సాగుతోంది.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

# పోలీస్ సంక్షేమానికి దివస్" (గ్రీవెన్స్ డే)"




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 12- శుక్రవారం నాడు పోలీసు సిబ్బంది యొక్క శాఖాపరమైన సమస్యలపై సంక్షేమ దివాస్ ను నంద్యాల జిల్లా ఎస్పీ కే రఘువీర్ రెడ్డి నంద్యాల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించినారు. జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లు మరియు విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ సిబ్బంది, ఏ.అర్ సిబ్బంది హోమ్ గార్డ్స్ వారి యొక్క సమస్యలు గురించి ఎస్పీ గారికి తెలియ చేసినారు. జిల్లా ఎస్పీ గారు సిబ్బంది నుండి వినతులను స్వయంగా స్వీకరించి, వారి సమస్యలను సమగ్రంగా అడిగి తెలిసికొని వాటిపై సత్వరమే తగు పరిష్కార చర్యలు తీసుకుంటామని పోలీస్ సిబ్బందికి భరోసా కల్పించారు.ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కారించాలని సంబంధిత పోలీస్ ప్రధాన కార్యాలయం అధికారులకు ఎస్పీ గారు ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ విధి నిర్వహణలో నిమగ్నమైన సిబ్బంది యొక్క సంక్షేమానికి పెద్ద పీఠ వేస్తూ పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమం ద్వారా సిబ్బంది సమస్యలపై సత్వర చర్యలు తీసుకోని పరిష్కరిస్తున్నారు.విధుల్లో సిబ్బంది ఇబ్బంది పడకుండా వారి సమస్యల తొలగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చెయ్యటమే లక్ష్యమని తెలియ చేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ సూర్యమౌళి పాల్గొన్నారు.

# 9346188819 ఈ నంబర్ తో కాల్ వచ్చిందా జాగ్రత ......



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 12-. నంద్యాల జిల్లా ప్రజలు ఎవరైనా అజ్ఞాత వ్యక్తుల నుంచి 9346188819 అనే నెంబర్ ఫోన్ చేస్తే జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి శుక్రవారం ప్రజలను అప్రమత్తం చేశారు.శుక్రవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం తాజాగా జరుగుతున్న సైబర్ మోసాలపై ప్రజలను అప్రమత్తం చేశారు . గత కొద్ది రోజులుగా9346188819 నంబర్ నుండి కొందరు వ్యక్తులు కాల్ చేస్తూ నేను ఏ ఎస్ ఐ అశోక్ కుమార్ అని ,అశోక్ రెడ్డి అని ,మరి ఏ ఇతర పేరుతోనైనా పోలీసు డిపార్టుమెంట్ కు చెందిన వారిని గాని మరి ఇతర డిపార్టుమెంట్ కు చెందిన వారని గాని కాల్ చేసి మా బందువులు అని గాని,పోలీసు డిపార్ట్మెంట్ వారు హాస్పిటల్ లో ఉన్నారు కావున నావద్ద ఫోన్ పే లో డబ్బులు లేవు మీరు నా ఫోన్ పేకు డబ్బులు పంపిస్తే నేను ఒక గంటలో మా పోలీసు కానిస్టేబుల్ తో నగదు రూపంలో మీకు పంపిస్తాను అంటూ మాయ మాటలతో మోసం వస్తున్నారని తెలిపారు. ఇప్పటివరకు ఈ విధంగా ఆంధ్రప్రదేశ్ లో మొత్తంలో 14 సైబర్ కేసులు ఆన్లైన్ పోర్టల్ నందు నమోదు కావడం జరిగిందని తెలిపారు. ఎవరైనా ఈ విధంగా మోసపోతే టోల్ ఫ్రీ నెంబర్ 1930కి కాల్ చేసి సంప్రదించాలని జిల్లా ఎస్పీ రఘు రెడ్డి తెలిపారు.

# డిఎస్పీ దంపతులకు స్వామి వివేకానంద చిత్రపటంబహుకరణ...



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :-జనవరి12డోన్తాలూకా వినియోగదారుల రక్షణ సంఘం అధ్యక్షులు ఏఈ నాగరాజు అధ్యక్షతన డిప్యూటీ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్



నివాసులు రెడ్డి ఆయన సతీమణి ఝాన్సీ లక్ష్మి కి స్వామి వివేకానంద 161 వ జయంతి సందర్భంగా స్వామి వివేకానంద, ఝాన్సీ లక్ష్మీ బాయి చిత్రపటములను అందజేయడం జరిగినది ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా రిటైర్డ్ హెడ్మాస్టర్ సుబ్బరాయుడు రోటరీక్లబ్ మాజీ సెక్రెటరీ జిరాజయ్యగౌడ్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా వినియోగదారుల సంఘం గౌరవాధ్యక్షులు శ్రీ మల్లికార్జున స్వామి హాజరయ్యారుఈసందర్భంగాఏ ఈ నాగరాజు మాట్లాడుతూ డోన్ డివిజన్ స్థాయిలో డిఎస్పి శ్రీనివాసులు రెడ్డి వచ్చిన తర్వాత ఫ్రాక్షన్ తగాదాలు గలాటాలు,కొట్లాటలుఫ్రాక్షనిజంఇటువంటివి రూపుమాపారు అంతేకాకుండా పోలీసులు కట్ట సాంస్కృతికి స్వస్తి చెప్పారుపార్టీలకు అతీతంగా ప్రజలకు పౌరులకు రక్షణ కల్పిస్తూ సామాజిక సేవా కార్యక్రమాలుచేపట్టారు ఆ యన సతీమణి ఝాన్సీ లక్ష్మీ కార్తీకమాసం నందు అంబేద్కర్ విగ్రహం దగ్గర పక్షం రోజులు అన్నదాన కార్యక్రమంలో పేద ప్రజలకు అందజేస్తూ స్వయంగా సేవా కార్యక్రమాలను చేపట్టారు అంతేకాకుండా దైవఆజ్ఞ ఆధ్యాత్మిక కార్యక్రమాలను కూడా పాల్గొంటూ ప్రజా సేవా కార్యక్రమాలను స్వచ్ఛందంగా చేపట్టారు శ్రీనివాసు రెడ్డి సేవలు నంద్యాల జిల్లాకే ఆద ర్శంగా ప్రజలకుపారదర్శకం గా సేవా కార్యక్రమాలుప్రజారక్షణ కల్పించడంలోఈయనకు తోడుగా డోన్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ డోన్ అర్బన్ ఎస్సై శరత్ చంద్రారెడ్డి మరియు పోలీసు అధికారులు అందరూప్రజలకుపరిరక్షణ కల్పించడంలోవారి సేవలు ప్రశంసనీయమని ఆయన అన్నారు

# బొమ్మలసత్రం లో శిల్పా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్

## శిల్పా మహిళా బ్యాంక్ ఛైర్ పర్సన్ నాగినిరవిసింగారెడ్డి

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 12-నంద్యాల పట్టణం బొమ్మల సత్రంలో నూతనంగా శిల్పా సేవాసమితి ఆద్వర్యంలో శిల్పా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను శిల్పా మహిళా బ్యాంక్ ఛైర్ పర్సన్ నాగినిరవిసింగారెడ్డి ప్రారంభించారు. మహిళా బ్యాంకు ఛైర్ పర్సన్ మాట్లాడుతూ . పేదింటి మహిళలు ఉచిత కుట్టు శిక్షణా కేంద్రంలో శిక్షణ పొంది భవిషత్తులో అర్థికంగా అభివృద్ధి సాధించాలని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు.నంద్యాల పట్టణం బొమ్మల సత్రంలో ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిషోర్ రెడ్డి చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మహిళలు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు . ఎమ్మెల్యే సూచనల మేరకు టైలరింగ్ సెంటర్ ప్రారంభించామన్నారు. ఈ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా శిక్షణ పొందిన మహిళలు అర్థికంగా అభివృద్ధి సాధించి కుటుంబానికి ఆసరాగా నిలవాలని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో శిల్పా మహిళా బ్యాంక్ డైరెక్టర్ పూర్ణిమ, మహిళలు పాల్గొన్నారు.



# జిల్లా కేంద్రంలో 24 గంటల రిలే దీక్షలు...



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- జనవరి 12 సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీల రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మె 32వ రోజుకు చేరింది.ప్రభుత్వ నిరంకుశ వైఖరిపై ఉద్యమాన్ని బలోపేతం చేసే దిశగా రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రాలలో ఆరు రోజులుగా 24 గంటల రిలే నిరాహార దీక్షలు జరుగుతున్న విషయం తెలిసిందే.అందులో భాగంగా శుక్రవారం డోన్ ప్రాజెక్టు నుండి అంగన్వాడీ కార్యకర్తలు నంద్యాలకు బయలుదేరి వెళ్లినట్లు సిఐటియు జిల్లా కార్యదర్శి టి.శివరాం తెలిపారు.శుక్రవారం డోన్ ప్రాజెక్టు తరపున ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జి.షేబారాణి,డోన్ సెక్టార్ నాయకురాళు సులోచన,సుమలత,బేతంచెర్ల సెక్టార్ నాయకురాళ్లు నాగలక్ష్మి, రామేశ్వరి,సుబ్బలక్ష్మి,శివమ్మ, రమణమ్మ,రామలక్ష్మమ్మ తదితరులు నంద్యాల జిల్లా కేంద్రంలో జరుగుతున్న24 గంటల రిలే నిరాహార దీక్షలలో కూర్చున్నట్లు ఆయన తెలిపారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190